విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 13,అక్టోబర్ 2023

ఘనంగా ఐదు కల్లు సదాశివన్ 35వ వర్ధంతి

సంఘసంస్కర్త, ప్రజా సేవకుడు ఐదు కల్లు సదాశివన్....సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-శింగనమల : అనంతపురం రూరల్ మండల పరిధిలోని సమతా గ్రామంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర వర్గ సభ్యులు డి. జగదీష్ హాజరై ఐదు కల్లు సదాశివన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు పాల్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున, ఐదు కల్లు రవీంద్ర, డాక్టర్ భాను కిరణ్ సూర్యనారాయణ రెడ్డిలు హాజరైనారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్కూలు విద్య వరకు మాత్రమే అభ్యసించి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై బాల్యంలోనే హరిజనోద్ధరణకు అహర్నిశలు శ్రమించిన మహోన్నతుడని, హరిజనుల ఇళ్లకు వెళ్లి వీధులను పరకలతో ఊడ్చడం, వారి పిల్లలకు స్నానం చేయించడం, లాంటి పనులు చేసేవారని వారి సేవలను కొనియాడారు. స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని, బ్రిటిష్ పోలీసుల పై శారీరక చర్యలపై తిరగబడి పోరాటం చేశాడన్నారు. పేద, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికోసం సొంతంగా హాస్టల్ని ఏర్పరిచి పేద విద్యార్థులకు అన్నం పెట్టిన మహోన్నత వ్యక్తని, సదాశివన్ స్థాపించిన హాస్టల్లో చదువుకున్న వ్యక్తి మన రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కూడా ఉన్నారన్నారు. స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి ఎక్కువ సంవత్సరాలు బళ్లారి సెంట్రల్ జైలులో గడిపాడని, నీతికి, నిజాయితీకి, నిష్కలంక, రాజకీయ ,జీవితానికి ప్రజాప్రయోజనాల, రాజకీయ, నిబద్ధతకు, మారుపేరు కామ్రేడ్ సదాశివన్ అని కొనియాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జగదీష్ మాట్లాడుతూ కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమకు కృష్ణ జలాల మళ్లింపు ఒక్కటే శరణ్యమని అప్పట్లో సిపిఐ రాష్ట్ర నాయకులు ఐదుకల్లు సదాశివన్ అనేక ఉద్యమాలు పోరాటాలు, వారి నిరంతర కృషి వల్లే నేడు జిల్లాలో కృష్ణా జలాలు రాయలసీమకు అందున్నాయన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ సదాశివన్ నిరంతరం పేదల అభ్యున్నతి కొరకు పాటుపడిన మహోన్నతుడని, సోషలిస్ట్ ఉద్యమంలో ఎనలేని పాత్ర పోషించాడన్నారు. 1935 సంవత్సరంలో అనంతపురంలో గట్టు వెంకటరమణప్ప సహకారంతో కేశవ విద్యానికేతన్ పేరుతో హరిజన హాస్టల్ నిర్వహణ బాధ్యతలను ఐదు కల్లుసదాశివన్ చేపట్టారని, జిల్లాలోని ప్రతి పల్లెను ఇంటింటికి తిరిగి కొర్రలు, జొన్నలు, సద్దలు, వసూలు చేసి హాస్టల్లోనే పిల్లలకు ఆహారం పెట్టేవాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, కేశవరెడ్డి,శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టినారాయణస్వామి, శ్రీరాములు, పద్మావతి, రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయస్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి శ్రీకాంత్, మండల కార్యదర్శి రమేష్ ,రవీంద్ర, మండల సహాయ కార్యదర్శి నరేష్ ,నాయకులు బందారు శివ, వన్నారెడ్డి ,జయలక్ష్మి, శారద, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమా మహేష్, విశ్వ, రైతు సంఘం శింగనమల నియోజకవర్గ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

పేదలపై విద్యుత్ భారాలు తగ్గించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: పేదలపై భారాన్ని తగ్గించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని యల్లనూరు రోడ్డులో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం శీతాకాలం ఉన్నప్పటికీ వేసవి కాలాన్ని తలపించే విధంగా గృహ విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయ న్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై భారము మోపుతున్నారు. అలాగే విద్యుత్ సంస్కరణ పేరుతో ఉచితంగా రైతుల వంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తామని చెప్తున్నారు. కానీ రాబోవు రోజుల్లో రైతులపై విద్యుత్ చార్జీలు మోపాలని చూస్తున్నాయన్నారు. విద్యుత్ ప్రైవేటీ కరణ ఆపాలన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలి. ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఎక్కడ నివసిస్తున్నా 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ రాయితీని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సి,పెద్దిరాజు, శ్రీనా మండల సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, సంజన్న, రమాదేవి, నారాయ ణమ్మ సలీమ్, జమిలా పాల్గొన్నారు.

ఐదుకల్లు సదాశివన్ పేదల పక్షపాతి

విశాలాంధ్ర- ఉరవకొండ: బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఐదుకల్లు సదాశివన్ పేదల పక్షపాతిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని సిపిఐ పార్టీ ఉరవకొండ తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున, చెన్నా రాయుడు, అన్నారు. ఐదు కల్లుసదాశివన్ 35వ వర్ధంతి కార్యక్రమాన్ని ఉరవకొండ సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, మహిళా సంఘం నాయకురాలు వన్నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జరగాలంటే జగన్ ను ఇంటికి సాగనంపాల్సిందే

సీపీఐ శ్రేణులకు రామక్రిష్ణ దిశానిర్దేశం...

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : వైసిపి దుర్మార్గపు పాలనతో ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలైందని అభివృద్ధి జరగాలంటే జగన్ ను ఇంటికి సాగనంపాల్సిందే నని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ఆపార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో జరిగిన ఆపార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సభ్యురాలు, ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామక్రిష్ణ సహా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలకు ఏపికి పూర్తిగా అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు.ఆయా ప్రభత్వాల మెడలు వంచెందుకు పార్టీ శ్రేణులందరూ సమాయత్తం కావాలన్నారు. అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించేందుకు ఆందోళనలు నిర్వహించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 న సంగమేష్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సదస్సు నిర్వహించాలన్నారు.కృష్ణా జలాల పునఃసమీక్ష పేరుతో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ 18 న కడపలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్త సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ నెలలో రైతు సంఘం జిల్లా మహాసభలు నిర్వహించాలన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని నిరంకుశ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు.దీనిపై ప్రజలను చైతన్య పరిచి 15 వరకు ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అనంత కార్పొరేషన్ ను చెత్త ముండాకొడుకులు పాలిస్తున్నారు

▶చెత్త ఎత్తే వారు లేరంటూ వైసీపీ కౌన్సిల్ సభ్యులు చెప్పడం సిగ్గుచేటు
▶అనంత కార్పొరేషన్ పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ధ్వజం..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : అనంత కార్పోరేషన్ లో చెత్త ముండాకొడుకులు రాజ్యమేలుతున్నారని ప్రజలు ఓట్లేసి 49 మంది కార్పొరేటర్లను గెలిపిస్తే గడ్డి పీకుతున్నారా అంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ అనంత పాలకవర్గంపై విరుచుకు పడ్డారు. ఈమేరకు గురువారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్లతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో వై నాట్ 175 అని చెప్పుకునే సీఎం జగన్ మోహన్ రెడ్డికి 49 మంది కార్పొరేటర్లతో పాటు మొత్తం ఎక్స్ అఫిషియో సభ్యులందరూ వైసిపి చెందిన వారే ఉన్న అనంత కార్పోరేషన్ లో జరుగుతున్న సొంతింటి కుంపటి తెలియలేదా అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. నగరంలో చెత్త ఎత్తే వారు లేరని, వీధి దీపాలు లేవని సాక్షాత్తు వైసిపి కార్పొరేటర్లే కౌన్సిల్ లో మాట్లాడుతుంటే జవాబు చెప్పే వాడే లేదని విమర్శించారు.అనంత కార్పోరేషన్ లో జరిగిన టెండర్ వ్యవహారంలో 6 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని వైసిపి కార్పొరేటర్ చెప్పడంతో వైసిపి ప్రభుత్వ పాలన ఎంత దుర్మార్గంగా ఉందో అర్థమౌతోందని దుయ్యబట్టారు.ఇలాంటి తప్పుడు పనులు రాష్ట్రమంతా చేయడానికి సీఎం జగన్ వై నాట్ 175 కావాలంటున్నాడని తూర్పారబట్టారు. అనంత కార్పొరేషన్ లో చెత్త లేకుండా చేశామని, లైట్లు వేశామని కనీసం మేయర్, కమిషనర్ కూడా చెప్పలేక పోవడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంతటి అవినీతి అక్రమాలు జరుగుతుంటే సీఎం జగన్ ఎవరికి కావాలని అసహనం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అరాచకవాదిగా గుర్తింపు పొందాడని రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల ప్రజల్లో ఏ ఒక్కరూ ఆయనను కోరుకోవడం లేదని విమర్శించారు.తాడేపల్లిలో ప్రజా వేదికను కూల్చివేసి ప్రారంభించిన సీఎం జగన్ దుర్మార్గమైన పనులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని ఇదేమిటని ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల నాయకుల ఇళ్ళ వద్ద పోలీసులను కాపలా పెట్టడమే ఇందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే నియంత సీఎం పోవాలని జగన్ ను తరిమి కొట్టేందుకు ప్రజలందరూ తమతో కలసి రావాలని రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జగదీష్,జిల్లాకార్యదర్శి జాఫర్,సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

గందరగోళంగా సబ్సిడీ బియ్యం పంపిణీ

▶ఆగ్రహం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
▶సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం : సీపీఐ

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెలా అందిస్తున్న సబ్సిడీ బియ్యం పంపిణీలో ఉరవకొండలో అస్తవ్యస్తంగా తయారు కావడంతో లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్టోర్ డీలర్లు వద్దకు వెళ్లి రేషను తీసుకు వచ్చేవారు అయితే ఇంటింటికి సబ్సిడీ బియ్యం సరఫరా చేసేందుకు వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో చాలామంది లబ్ధిదారులు వాహనంలోనే బియ్యాన్ని తీసుకు నేవారు. అయితే వాహనాలు సక్రమంగా రాకపోవడంతో సబ్సిడీ బియ్యం కోసం తిరిగి డీలర్ల వద్దకు లబ్ధిదారులు వెళ్లడంతో కొంతమంది స్టోర్ డీలర్లు తమ వద్ద బియ్యం స్టాకు లేవని వేరే ఎక్కడైనా తీసుకోవాలని సమాధానం చెబుతున్నారు దీంతో లబ్ధిదారులు ఎవరి వద్ద సబ్సిడీ బియ్యాన్ని తీసుకోవాలో అర్థం కాక ఇబ్బందులకి గురవుతున్నారు ఆన్లైన్ ద్వారా లబ్ధిదారులు ఎక్కడైనా బియ్యాన్ని తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించినప్పటికీ చాలామంది డీలర్లు దీనిని పాటించడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. గతంలో తమ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు మాత్రమే బియ్యం వేస్తామని కొంతమంది డీలర్లు చెప్తున్నారు మరి కొంతమంది డీలర్లు సాంకేతిక సమస్యలు ఉన్నందున తాము బియ్యం సరఫరా చేయలేకపోతున్నామని వేరే ఎక్కడికైనా వెళ్లి తీసుకోవాలని సమాధానం చెబుతున్నారు. దీంతో లబ్ధిదారులు ఎవరి వద్ద బియ్యం వేయించుకోవాలో తెలియక సతమతమ వుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని రెవిన్యూ అధికారులు దృష్టికి కూడా లబ్ధిదారులు అనేకమార్లు తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.

అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి సిపిఐ.... ఉరవకొండ పట్టణంలో సబ్సిడీ బియ్యం పంపిణీ లో జరుగుతున్న అవకతవకలపై అధికారులు వెంటనే స్పందించాలని అర్హులైన లబ్ధిదారులు అందరికీ ప్రతి నెల కూడా సబ్సిడీ బియ్యం సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ తాలూకా ప్రధాన కార్యదర్శి జె.మల్లికార్జున మండల కార్యదర్శి తలారి మల్లికార్జున అధికారులకు విజ్ఞప్తి చేశారు. పట్టణానికి చెందిన అనేకమంది మహిళ లబ్ధిదారులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సిపిఐ నాయకులు దృష్టికి తీసుకురావడంతో వారు వెంటనే స్పందించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు అక్రమాలపై జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తాము తీసుకెళ్తామని వారు తెలిపారు. లబ్ధిదారులు అందరికీ కూడా సబ్సిడీ బియ్యాన్ని సరఫరా చేయకపోతే ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు తెలిపారు.

చర్యలు తీసుకోవాలంటూ విచారణ అధికారికి సీపీఐ వినతి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి వచ్చిన విచారణ అధికారికి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు గల గైనకాలజిస్టులు అనంతపురం, బెంగళూరుకు రెఫర్ చేస్తున్నారని, అలాగే ప్రైవేట్ నర్సింగ్ హోమ్లకు రెఫర్ చేస్తూ డబ్బులు ఇస్తేనే డెలివరీ చేసే పద్ధతి ఉన్నదని, ఇలా ప్రవర్తిస్తున్న వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ లేదని 12 గంటల తర్వాత ఓపి క్లోజ్ చేస్తున్నారని, ప్రభుత్వాసుపత్రికి వచ్చే పేదలకు సరైన వైద్యం అందించాలని విచారణ అధికారికి వినతిపత్రం అందించారు. ఇక్కడే డెలివరీలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సిపిఐ పట్టణ నాయకులు జబివుల్లా, ఫక్రుద్దీన్, వెంకటేషప్ప పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ కు ఓటమి భయంతోనే

విశాలాంధ్ర-ధర్మవరం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయము చుట్టుకొందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం తన స్వగృహములో విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సామర్లకోటలో పవన్ కళ్యాణ్ పై చేసిన వాక్యాలు సమంజసం కాదని,మాట్లాడే పద్ధతిని మార్చుకోవాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ పై ముఖ్యమంత్రి అభద్రతాభావంతోనే వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని వారు తీవ్రంగా ఖండించారు. జగన్మోహన్ రెడ్డి తండ్రి రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం తాను చేసిన శవరాజకీయం గూర్చి తెలుగు ప్రజలందరికీ తెలుసునని తెలిపారు. ఇటీవల అనంతపురంలో నిన్ను నమ్మి వచ్చిన ఎక్స్ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి కుటుంబానికి, ఎక్స్ జెడ్పీ చైర్మన్ కవితకు, తెలంగాణ కొండా సురేఖకు, నెల్లూరు ఆనంద నారాయణ రెడ్డికి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వీరందరికీ రాజకీయ జీవితం లేకుండా ఎలా చేస్తున్నావో ప్రజలందరికీ తెలిపారు. మరి మా నాయకుడు పవన్ కళ్యాణ్ చెప్పిన మాట ప్రకారం రబ్బరు చెప్పులు వేసుకునే వారిని కూడా నాయకుల్ని చేశాడని,జనసేన పార్టీ కార్యకర్తలంతా తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటారని తెలిపారు. అదేవిధంగా గురువారం ధర్మవరంలో మాంగళ్య షాపింగ్ మాల్ను ప్రారంభించడం పట్టు చీరల వ్యాపారుల నాశనం కొరకేనని వారు ఎమ్మెల్యే కేతిరెడ్డి పై దుయ్యబట్టారు. పట్టణంలోని చేనేత కార్మికులను, చేనేత వ్యాపారులను ఎమ్మెల్యే ఏమి మంచి చేయాలనుకున్నాడు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చేనేత నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి, చేనేత అభివృద్ధికి కృషిచేసి మన ధర్మావరాన్ని మనమే కాపాడుకోవాలని తెలిపారు.

టెన్త్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

విశాలాంధ్ర-ధర్మవరం: డీఈవో మీనాక్షి దేవి ఆదేశాల మేరకు పట్టణములో పదవ తరగతి తప్పిన విద్యార్థులు విద్యార్థులు మార్చి 2024లో జరిగే పరీక్ష ఫీజు, మైగ్రేషన్ సర్టిఫికెట్ ఫీజు చెల్లింపు గడువును ఈనెల 20 వరకు పొడిగించినట్లు ఎంఈఓ లు గోపాల్ నాయక్,రాజేశ్వరి దేవి తెలిపారు. వారు మాట్లాడుతూ అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చునని మూడు సబ్జెక్టులు కంటే తక్కువ ఉంటే 110 రూపాయలు, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఉంటే 125 రూపాయలు, మైగ్రేషన్ సర్టిఫికెట్ కోసము 80 రూపాయల ఫీజు చెల్లించాలని తెలిపారు. స్కూల్ లాగిన్ లో మాత్రమే ఫీజులు చెల్లించాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

న్యాయవాదుల నిరాహార దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర బార్ కౌన్సిల్ 20 రూపాయల వెల్ఫేర్ స్టాంపుకు అదనంగా 20 రూపాయలు చెల్లించాలన్న జీవోకు నిరసనగా అనంతపురం న్యాయవాదులు గత ఎనిమిది రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. గురువారం ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు,కార్యదర్శి రాఘవేంద్ర తోపాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అందరూ అనంతపురంలోని దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావమును తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో పాటు జీవోను కూడా వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలో చెరువులు కొండ ప్రాంతాల నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ను తాసిల్దార్ యోగేశ్వరి దేవి సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో ట్రాక్టర్లను సీజ్ వేసి 25వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా రావులచెరువుకు వెళ్లి చెరువును కూడా పరిశీలించడం జరిగిందన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తే సహించేది లేదని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ఇకనుంచి రెవెన్యూ పోలీసులు సమన్వయంతో మట్టి మాఫియా పై దాడులు చేస్తామని తెలిపారు. రావుల చెరువులోని చెరువు నుంచి ధర్మవరం పట్టణంలోని భరత్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి తన ట్రాక్టర్లో మట్టిని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని వారు తెలిపారు.

నేత్రదానం చేసిన రంగనాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోట దాసరి వీధికి చెందిన వద్ది రంగనాయకులు అనే విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి అనారోగ్యంతో అనారోగ్యం తో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో అవగాహన కల్పించడంతో,కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు నేత్రాలను సేకరించడం జరిగింది. నేత్ర దానానికి సహకరించిన మృతిని భార్య రెడ్డమ్మ ,కుమారులు ఆనందు, ప్రసాదు, కుమార్తె దుర్గా, అల్లుడు సురేష్, చిప్పల రెడ్డప్ప, రంగాకు విశ్వ దీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్,మాధవ, రఘు, సభ్యులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం నిర్వీర్యం

విశాలాంధ్ర-పెనుకొండ: శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లో నందు మరియు సేబ్ స్టేషన్ల నుంచి అధికారులు గత ఐదు నెలలుగా వివిధ కేసుల్లో పట్టుబడ్డ కర్ణాటక మద్యంని అధికారుల సమక్షంలో గురువారం పెనుకొండ శివారు ప్రాంతం మడకశిర రోడ్డు నందు రోడ్ రోలర్ తో నిర్వీర్యం చేయడం జరిగిందని సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. కర్ణాటక నుండి ఆంధ్రాకు అక్రమంగా మద్యం తరలించిన వాటి విలువ దాదాపు 2 కోట్ల 58 లక్షల మద్యంను సీజ్ చేయడం జరిగిందని, అందులో భాగంగా సీజ్ చేసిన మద్యం అధికారుల సమక్షంలో నిర్వీర్యం చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే 826 కేసులు బుక్ చేశామని, అంతేకాక కర్ణాటక సరిహద్దు ప్రాంతం దగ్గరగా ఉండడంతో పలుమార్లుగా కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తీసుకొస్తున్న వారిపై పిడి యాక్ట్ లు కూడా పెట్టడం జరిగిందన్నారు. మరి ముఖ్యంగా ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తీసుకొని వస్తే వాహనం సీజ్ చేయడమే కాక మద్యంకు ఫైన్, వ్యక్తి మీద కేసు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, సెబ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగిందినీ ఈ మద్యం కేసుల్లో యాక్టివ్ గా పని చేసిన సిబ్బందిని గుర్తించి వారికి తగిన పారితోషకం కూడా ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేబ్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు, ముదిగుబ్బ మండలం కొండగట్టు పల్లి పంచాయతీ చెంచు గారి పల్లి తండా గ్రామంలో, ఇటీవల,ఆటో ప్రమాదానికి గురై చనిపోయిన వినోద్ కుమార్ నాయక్, వారి భార్య అయిన విజయలక్ష్మి బాయ్ కి రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నాయకుడు ఇందుకూరు నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, పంచాయతీ వైఎస్సార్సీపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలి

విశాలాంధ్ర-ధర్మవరం: సార్వత్రిక ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని టిడిపి శ్రేణులు కాటమయ్య, పరిసే సుధాకర్, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు,పట్టణంలోని ముఖ్య నాయకులకు,వార్డులలో గల ముఖ్య నాయకులకు ,ఎర్రగుంటసర్కిల్ వద్దగల పరిటాల కార్యాలయంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఆరు నెలల కాలం ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ప్రజాక్షేత్రంలోనే ఉండాలని, అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని అంతం చేయడమే మన ప్రధాన లక్ష్యము అని వారు తెలిపారు. నియోజకవర్గంలో తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరి వేయాలని తెలిపారు. ధర్మవరం టిడిపి అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ పోటీ చేస్తారని, ఎవరికి ఎటువంటి అనుమానం అవసరం లేదని ఊహాగానాలు అవాస్తవాలు వెళ్లవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపులుసు పెద్దన్న, శ్రీరామ్మూర్తి, అంబటి సనత్, మారుతి స్వామి, రాళ్లపల్లి షరీఫ్, చీమల రామాంజనేయులు, పట్టణంలోని వార్డుల ఇన్చార్జులు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

సూపర్ వాస్మోల్ తాగి మహిళ మృతి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : వైయస్సార్ కడప జిల్లా బద్వేలు మండలానికి చెందిన సుబ్బరాయుడు సరోజమ్మల కుమార్తె ఇండ్ల వెంగమ్మ (26) తంగేడుకుంట పంచాయితీ నల్లచెరువుపల్లిలో బుధవారం సూపర్ వాస్మాల్ తాగి మృతి చెందినట్లు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం బొగ్గులు కాల్చుకుని జీవనము గడుపుకోవడానికి గత నాలుగు రోజుల క్రిందట హిందూపూర్ నుండి నల్లచెరువుపల్లికి బతుకు తెరువు కోసం వచ్చారని, బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తన తల్లి సరోజమ్మ పనిచేయలేదని మందలించడంతో సూపర్ వాష్ మాల్ తాగి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం 2గంటలకు చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారన్నారు. పోస్ట్ మార్టం కూడా పూర్తి అవడం జరిగిందని గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

మడేనహళ్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని మడేనహళ్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపిపి సలహాదారు పవిత్ర వన్నూరస్వామి హాజరైయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం మీద ఒక అవగాహన డాక్టరుకు ఉంటుందన్నారు. కావాల్సిన మందులు తీసుకెళ్లి వారికి అండగా నిలిచే అవకాశం కలుగుతుందన్నారు. వీటన్నింటితో పాటు ఆరోగ్య శ్రీని కూడా ప్రతి పేదవాడూ వినియోగించుకునేలా తీర్చిదిద్దారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నూరస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మండల ఎంపిడిఓ భాస్కర బాబు, ఈఓపిఆర్డి బలరామ్, డాక్టర్లు శ్రావణ కుమార్, జస్వంత్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ ప్రైమరీ స్కూల్ సీజ్

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోనే నెహ్రూ నగర్ లో ఉన్న నారాయణ పాఠశాలలోనే ప్రైమరీ స్కూలుకు అనుమతులు లేకుండా తరగతి గదులు నిర్వహిస్తున్నందున ఆ పాఠశాలను ఎంఈఓ రెడ్డప్ప సీజ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇలా తరగతి గదులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, ఆయన పాఠశాల సిబ్బందికి హెచ్చరించారు. అదేవిధంగా ఫీజులు కూడా అధికంగా వసూలు చేస్తున్నారని, పలువురు తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు కలెక్టర్ ఉచిత విద్యను అందించాలని ఆదేశించిన ఈ పాఠశాలలో ఆదేశాలను ధిక్కరిస్తున్నారని వారిని ప్రశ్నించారు.

ధర్మవరంలో సందడి చేసిన సినీ తారలు

మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర - ధర్మవరం : ధర్మవరం పట్టణములో మాంగళ్య షాపింగ్మాల్ ను గురువారం సినీ తార మెహిరిన్, జబర్దస్త్ యాంకర్ అనసూయ, స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మున్సిపల్ చైర్మన్ లక్ష్మి ప్రారంభించారు. సినీ తారలను చూడటానికి వందల సంఖ్యలో అభిమానులు రావడం జరిగింది. సినీ తారులు చేతులు ఊపుతూ అందరికీ అభివందనాలు తెలిపారు. కేరింతలు, ఓరింతలతో ధర్మవరం మారుమొగింది. పోలీస్ బందోబస్తుకు కూడా గట్టిగా అమలుపరిచారు. ఎక్కడా ఎటువంటి గొడవలు లేకుండా పటిష్టత ఏర్పాటు చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో పాటు షాపింగ్ మాల్ను ముఖ్య అతిథులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద వస్త్ర వ్యాపార సంస్థ మాంగళ్య షాపింగ్ మాల్ వరంగల్ లో ప్రారంభమై అంచలంచెలుగా ఎదిగి, రెండు రాష్ట్రాలకు విస్తరించడం శుభాభినందనని తెలిపారు. అదేవిధంగా ధర్మవరంలో ఈ మాల్ను ప్రజలు కూడా ఆదరిస్తారని తెలిపారు. అనంతరం సినీ తారలు షాపింగ్ మాల్ అంతా తిరుగుతూ వినియోగదారులను ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పండుగ వాతావరణం సృష్టించారు. అనంతరం సినీ తారలు మాట్లాడుతూ ధర్మవరం పట్టుచీరలకు ప్రసిద్ధిగాంచిందని, తాము కూడా ధర్మవరం చీరల పట్ల మక్కువ చూపుతున్నామని తెలిపారు. మాంగళ్య షాపింగ్ మాల్ను కూడా ధర్మవరం ప్రజలు ఆదరించాలని తెలిపారు. తదుపరి మాల్ డైరెక్టర్లు మల్లికార్జున కసం నమశివాయ కాసం కేదార్నాథ్ కాసం శివప్రసాద్ పుట్లూరు అరుణ్ లు మాట్లాడుతూ అన్ని వర్గాలకు అన్ని రకాల వేడుకలకు నాణ్యమైన వస్త్రాలను అతి తక్కువ ధరలకే ఇవ్వడం తమ ప్రత్యేకత అని తెలిపారు. తమ సొంత మగ్గాలపై నేసిన వస్త్రాలను మార్కెట్ ట్రెండుకు అనుగుణంగా తయారు చేయించడం వల్ల పోటీ వస్త్రదారులకు అందకుండా ముందుకెళ్లడం జరుగుతోందని తెలిపారు. ధర్మవరంలో మాంగళ్య షాపింగ్ మాల్ను ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మా షాపింగ్ కాంప్లెక్స్ ను పట్టణ ప్రజలందరూ కూడా ఆదరించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, కాచర్ల అంజి, చాంద్ భాషా, కార్తీక్, అరుణ్, మూర్తి, పుట్లూరు వరుణ్, విశాల్ ప్రవీణ్, వివిధ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ నేత

విశాలాంధ్ర - ముదిగుబ్బ : ముదిగుబ్బ నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వంశీకృష్ణ ను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి, చల్లా శ్రీనివాసులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు శ్రీనివాసులు, ఎస్ఐ వంశీకృష్ణ తో, మండలంలో నెలకొన్న పలు సమస్యల గురించి చర్చించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-ఎన్.పి.కుంట: మండల పరిధిలోని పెదబల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి రాము, ఎంపీడీఓ ఆదినారాయణతో కలిసి పరిశీలించడమైనది. గురువారం మండలంలోని పెదబల్లి గ్రామంలోని సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. అంగన్వాడి సెంటర్ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహారా స్టాల్ ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈటెరాము, ఎంపీడీఓ ఆదినారాయణ, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు టి సరస్వతి, వైద్యాధికారులు డాక్టర్ ఆసియా, డాక్టర్ ఆనంద్ వర్ధన్, వాటర్ షెడ్ చైర్మన్ బయారెడ్డి, నాయకులు నారాయణస్వామి, ఉప సర్పంచులు రామకృష్ణ, గురికాని శ్రీరాములు తదితర వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక ఆర్డీటీ కార్యాలయంలో రొళ్ల, అగళి మండలాల్లో 18 గ్రామాలకు 22 మంది అనాథ వృద్ధులకు వితంతువులకు జీవనోపాధి కోసం గురువారం నిత్యవసర సరుకులను ఆర్డీటీ ఏటీఎల్ ఓబులేసు,కెనరా బ్యాంకు మేనేజర్ నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 36 కేజీలు బియ్యం,12 కేజీలు రాగులు,12 కేజీలు కంది బ్యాళ్ళు,12 కేజీలు గోధుమలు,6 కేజీలు నూనె నిత్యవసర సరుకులను పంపిణీ చేశామని తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు జీవనోపాధికి కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉంటుందని, గుర్తించి ఆర్డిటి సంస్థ వారు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది, సీఓ లు వెంకటేష్, శివప్రసాద్, లక్ష్మీదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర-తనకల్లు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే విషయంపై జే సి ఎస్ ఇన్చార్జ్ లకు సచివాలయ కన్వీనర్లకు గృహసారధులకు శిక్షణ కార్యక్రమాలు ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి శాసనసభ్యులు పివి. సిద్ధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ జగన్ అవసరమని, ప్రజల్లోకి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఎద్దుల మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, న్యాయవాది ఉమామహేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, దేశాయి గణేష్ రెడ్డి, కొండా మల్లికార్జున, జెసిబి అలీ, హేమ శేఖర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రాందేశాయ్, బీసీ నాయకులు సుధాకర్, అంకుల్, అంకుల్ తోపాటు మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశంలోనే జగనన్న సురక్ష ఆదర్శం

విశాలాంధ్ర-కదిరి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలందరూ సుభిక్షంగా ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ శుభలేఖ విశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని ముత్యాల చెరువు ఎంపీ యు పి పాఠశాల అవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం పరితపిస్తున్నారని ప్రజలందరూ వచ్చే 2024 ఎన్నికలలో ఆశీర్వదించాలని కోరారు.సంక్షేమ పథకాలతో పాటు విద్య వైద్యం ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించరన్నారు. అదేవిధంగా ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు పౌష్టికాహార పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజినప్ప, డాక్టర్లు వినోద్ కుమార్,కావ్య, కిరణ్ కుమార్, యాస్మిన్, వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.